TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :130 prajadivvs57@gmail. com శుక్రవారం 13, మార్చి 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

# కేంద్ర నిధులతోనే... తెలంగాణ ప్రభుత్వం నడుస్తుంది

ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఉత్త మాటగానే మిగిలింది

గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకున్న కాంగ్రెస్

కాంగ్రెస్ వెసపూరిత వాగ్దానాలపై ఛార్జ్‌షీట్ విడుదల

బిజెపి చీఫ్ రామచంద్రరావు



తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతుందని బిజెపి చీఫ్ రామ్ చంద్రరావు విమర్శించారు. పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే పథకాలన్నీ కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేవి లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు – వెసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బూటకపు హామీలు, వెసపూరిత ..మిగతా 2లో



ప్రజాక్షేత్రంలోకి

## వైఎస్ జగన్ ఎంట్రీ..!

ఆంధ్రప్రదేశ్‌లో పాలిటిక్స్ మరింత హీటెక్కాయి. వైసీపీ– టీడీపీ మధ్య ప్రత్యక్ష యుద్ధం జరుగుతోంది. వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు.. సీఎం చంద్రబాబుపై చేసిన ..మిగతా 2లో



ప్రతీకారం గుండాయిజం వైసిపి

## ఆయుధాలు

ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలనడం రాజకీయ కుట్ర

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల 2

ఇంటి తలుపులు బద్దలు కొట్టలేదు..

# ఈడ్చుకెళ్ళలేదు

నాడు ప్రొ.కోదండరాం ఇంటి తలుపులు బద్దలు కొట్టి తీసుకెళ్లలేదా: రేవంత్

నోటీసులు ఇచ్చి మర్యాదగా విచారణకు పిలిస్తే తప్పు అవుతుందా

అధికారంలో ఉండగా ఉద్యమకారులు గుర్తు రాలేదా

తప్పు చేసినవాళ్లు ఎవరైనా విచారణ ఎదుర్కోవాల్సిందే

జాతిపిత అంటే ఆస్తులు కొల్లగొట్టేవారు కాదు

జాతి కోసం సర్వం త్యాగం చేసినవారు

గ్రామాల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదే : సీఎం రేవంత్ రెడ్డి

మోదీ ప్రభుత్వం దేశంలో ఏక పార్టీ, ఏక వ్యక్తి వ్యవస్థను తీసుకువచ్చే కుట్ర చేస్తుంది



తప్పు చేస్తే ఎంతటి వారైనా విచారణ ఎదుర్కోక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రావినారాయణ రెడ్డి ఆడిటోరియంలో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి పురస్కారాన్ని ప్రదానం చేశారు. తెలంగాణ కోసం సర్వం కోల్పోయిన మహనీయుడు రావి నారాయణ రెడ్డి అని సీఎం గుర్తు చేశారు. ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారని, ఉద్యమకారులమని వాళ్లే చెప్పు కుంటున్నారని విమర్శించారు. పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా అని అంటున్నారని, తెలంగాణ సమాజానికి అవమానం జరిగిందని ప్రచారం చేస్తున్నారని సీఎం ఎద్దేవా చేశారు. ఆనాడు జాతిపిత గాంధీజీ పదవులను త్యాగం చేశారని, దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారని గుర్తు చేశారు. ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుడు కాదా అని ..మిగతా 2లో

## వైసీపీ ట్రాప్‌లో పడొద్దు


అలజడి సృష్టించేందుకే ఆ నేతల బూతులు

లడ్డూ కల్తీలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది

వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాలి

పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోం దని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ..మిగతా 2లో



మంచి అభ్యర్థులు ఏ పార్టీలో ఉన్నా

## ఓటేయండి



కారు గుర్తుపై ఎవరు నిలబడ్డా ఓటు వేయాలని అనడం సరికాదు

కేటీఆర్ తీరుపై మండిపడ్డ కవిత 2

సజ్జన్నార్ వ్యాఖ్యలపై

## హరీష్ రావు మండిపాటు

ఫోన్ ట్యాపింగ్‌చట్ట విరుద్ధం అని ఎలా ప్రకటిస్తారు

విచారణ చేయడమే పోలీసుల బాధ్యత తీర్పులు చెప్పడం కాదు

కెసిఆర్ విచారణ తరవాత ప్రకటనపై అభ్యంతరం



చట్టవిరుద్ధ ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ విచారణ ముగిసిందని నగర పోలీస్ కమిషనర్, సిట్ ఇన్‌ఛార్జ్ సజ్జనార్ చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం విచారణలోనే ఉన్నపుడే ఇల్లీగల్ అని ఎలా తేల్చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇల్లీగల్ అవునా కాదా అనేది ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం నిర్ణయాంచాల్సి ఉంటుందని ..మిగతా 2లో

## సోషల్ మీడియాపై అక్రమ కేసులు చెల్లవు

ఫిర్యాదు చేసిన వ్యక్తి తనకు నష్టం జరిగిందని నిరూపించుకోవాలి

సుప్రీంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ

సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ



2



తెలంగాణ ప్రజలను

## అవమానించిన కేంద్రం

ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉన్నా దక్కింది గుండు సున్నా

బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేవి లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ..మిగతా 2లో

సంఘ్ మొదటి సిద్ధాంతం

## ఉత్తమ దేశ నిర్మాణం

ఆ లక్ష్యం చేరుకోవడానికి వ్యక్తి నిర్మాణం చేయడం

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం

సంఘ్‌ని అర్థం చేసుకోవాలంటే సంఘ్ తో నడవాలి

ఆరెస్సెస్ సర్ సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ని అర్థం చేసుకోవాలంటే సంఘ్‌లో భాగం వల్లే సాధ్యమని ఆరెస్సెస్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ అన్నారు. వందేళ్ళు పూర్తయితే ఏ సంస్థ అయినా ఉత్సవాలు చేసుకుంటుందని, ..మిగతా 2లో

## బలూచీ ప్రావిన్సులో నరమేధం

ఆత్మాహుతి దాడిలో 50 మది మృతి

పాక్ సైన్యం ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మహుతి దాడులు 2



# సోషల్ మీడియాపై అక్రమ కేసులు చెల్లవు

కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. సోషల్ విడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ విడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నవెదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన ఆక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నవెదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నవెదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నవెదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నవెదు చేయకుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసేటప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకు గానూ సోషల్ విడియా వారియర్ శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నవెదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది.

## జోగి కుటుంబానికి భద్రత కల్పించండి

### హైకోర్టులో మాజీమంత్రి పిటిషన్

వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ తన భద్రత విషయమై ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని తన నివాసంపై టిడిపి కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆయన లంచ్ వెషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆయన కుమారుడు జోగి రోహిత్ కుమార్ కూడా హైకోర్టులో మరో లంచ్ వెషన్ పిటిషన్ వేశారు. తమ ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదని రోహిత్ తన పిటిషన్‌లో ఆరోపించారు. గుంపులుగా వచ్చిన వ్యక్తులు దాడి చేస్తుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకుండా కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని పేర్కొన్నారు. తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే భద్రత కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆధారాలుగా కోర్టుకు సమర్పిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు.

## సురక్షిత నీటితోనే గ్రామీణ ఆరోగ్య భారత్

గ్రామీణ భారతదేశానికి సురక్షితమైన తాగునీటిని అందించడానికి అంకితమైన స్ఫూర్తిదాయకమైన నిధుల సేకరణలో పింకీరెడ్డి పాలు పంచుకున్నారు. చౌమహల్లా ప్యాలెస్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ గ్రామీణ భారతదేశానికి సురక్షితమైన తాగునీటిని అందిస్తుంది. కుటుంబాలను అనారోగ్యం నుండి కాపాడుతుంది. పిల్లలు ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాలను గడపడానికి అవకాశాన్ని ఇస్తుంది.రవి రెడ్డి స్థాపించిన ఈ సంస్థ, పరిశుభ్రమైన నీటిని ఒక ప్రత్యేక హక్కుగా కాకుండా, రోజువారీ వాస్తవికతగా మార్చడం ద్వారా నిశ్శబ్దంగా సమాజాలను మారుస్తుంది అన్నారు.ఈ ప్రయాణంలో భాగం కావడం , నిజమైన మార్పును నమ్మే చాలా మంది ప్రముఖులతో నడవటం చాలా గర్వంగా అనిపించిందన్నారు. నిధుల సేకరణకు నాయకత్వం వహించి, మరిన్ని గ్రామీణ పాఠశాలలు, సంఘాలు , గ్రామాలకు సురక్షితమైన నీటిని తీసుకెళ్లినందుకు నా స్నేహితురాలు ప్రతీక్ష ప్రశాంత్‌కు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

## సంఘ్ మొదటి సిద్ధాంతం ఉత్తమ దేశ నిర్మాణం

మొదటి పేజీ తరువాయి...

కానీ వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం అనే సంఘ కార్యాన్ని మరింత విస్తరించే పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. సంఘ కార్య శతాబ్ది సందర్భంగా హైదరాబాదులో "100 ఏళ్ళ సంఘ్ యాత్ర - కొత్త ఆశయాలు" కార్యక్రమంలో సుమారు 1000 మంది వివిధ రంగాల మేధావులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తొలుత హైదరాబాదులోని సీనియర్ బ్యూరోక్రాట్స్, సినీరంగ ప్రముఖులతో సమావేశమై ఆరెస్సెస్ ఆశయాలను తెలియజేశారు.గత పది, ఇరవై ఏళ్లలో సంఘ కార్యం ఎంతో విస్తరించిందని తెలియజేస్తూ సంఘ్‌ను అర్థం చేసుకోవడం చాలా కష్టమని, సంఘ్ లాంటి పని సమాజంలో మరొకటి లేదని ఒకవేళ పైపైన అర్థం చేసుకుంటే తప్పుగా కూడ అర్థం కావొచ్చని పేర్కొన్నారు. అందుకే, సంఘ్‌లో భాగం కావడం ద్వారానే సంఘ కార్యాన్ని అర్థం చేసుకుని అనుభవాన్ని పొందాలని అన్నారు. "సంఘ్ మొదటి సిద్ధాంతం ఉత్తమ దేశ నిర్మాణం లక్ష్యంగా వ్యక్తి నిర్మాణం చేయడం. ఇదే ముఖ్యమైన పని. దీని మీదే ధ్యాస పెడుతుంది సంఘ్,ఏ వ్యక్తినైతే నిర్మాణం చేస్తామో, ఆ వ్యక్తి అలాగే ఉండాలి కూడా,ఈ కార్యం సుదీర్ఘ మైంది, అలాగే కేంద్రీకృతంగా జరిగే పని,అందుకే వ్యక్తి నిర్మాణం అన్న ఒకే ఒక విషయంపై కేంద్రీకృతమై, సంఘ్ పనిచేస్తోంది. ఈ పని తప్ప, మరో పని చేయాల్సిన అవసరం సంఘ్‌కి లేదు" అని స్పష్టం చేశారు. స్వయంసేవకులు దేశవ్యాప్తంగా ఒక లక్షా ముప్పై వేలకు పైగా చిన్నా పెద్ద సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నారని, సమాజం నుంచి కూడా సహాయాన్ని తీసుకోగా మిగిలిన కార్యం కోసం అవసరమైనవి వారే భరిస్తూ పని పూర్తి చేస్తారని సంఘ కార్యశైలిపై అవగాహన కల్పించారు.

## బలూచీ ప్రావిన్సులో నరమేధం

పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో నరమేధం కొనసాగుతోంది. పాక్ సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ఆత్మాహుతి దాడులు సాగుతున్నాయి. దీంతో ఇప్పటికే వందల్లో మృతి చెందారు. బలూచిలోని 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహిస్తూ బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువరించింది. పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని వెల్లడించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. అయితే ఆ బాంబర్ పేరును మాత్రం వెల్లడించలేదు. బలోచిస్థాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్లు బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరస్థులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్ భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యలు కొనసాగిస్తున్నాయని.. ఇందులోభాగంగా ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు. స్థానిక పౌరుల వేషధారణలో ఉన్న బలోచ్ రెబల్స్ పాఠశాలలు, బ్యాంకులు, మార్కెట్లు, ఆసుపత్రులలోకి ప్రవేశించి కాల్పులకు తెగబడుతున్నారని పాక్ మిలిటరీ తెలిపింది. ఏదైనా నగరం లేదా వ్యూహాత్మక స్థావరాన్నిఅ స్వాధీనం చేసుకోవడానికి బలోచ్ రెబల్స్ ప్రయత్నాలు చేస్తున్నాయని, అయితే వాటిని తమ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయని పేర్కొంది.

## తెలంగాణ ప్రజలను అవమానించిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి...

ఆరోపించారు. పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన విడియాతో మాట్లాడుతూ తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

## మంచి అభ్యర్థులు ఏ పార్టీలో ఉన్నా ఓటేయండి

మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని గుణం చూసి ఓటేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. పైసలు కాదని పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం విడియాతో కవిత మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా విమర్శలు చేశారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు. చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి, నాటకాలాడు తున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు. కేందప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు వేదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా.. ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

## సజ్జన్నార్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణ కింద పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై విచారణ కొనసాగుతున్న దశలోనే దీనిని అక్రమంగా పేర్కొనడం చట్ట విరుద్ధమని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ తరహా వ్యాఖ్యలు సిట్ చీఫ్ సజ్జనార్ చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఏ ఆరోపణను నేరంగా పరిగణించ కూడదన్నది స్థిరమైన న్యాయసూత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో భాగమైన డాక్టరిన్ ఆఫ్ ప్రిజంప్షన్ ఆఫ్ ఇన్నెసెన్స్ చెబుతుందని తెలిపారు. దర్యాప్తు చేయడమే పోలీసుల బాధ్యత తప్ప, తీర్పు చెప్పే అధికారం వారికి లేదని వ్యాఖ్యానించారు..ఫోన్ ట్యాపింగ్ చట్టబద్ధమా కాదా అన్నది భారత టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5(2), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట అలాగే పీయూసీఎల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో న్యాయస్థానమే నిర్ణయించాల్సి ఉంటుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ సిట్ విచారణ పూర్తయ్యిందని చేసిన అధికారిక ప్రకటనలోనే అక్రమమం అని తేల్చడం సరికాదని అన్నారు. సిట్ చీఫ్ సజ్జనార్ వ్యాఖ్యలు దర్యాప్తు ఫలితంపై ముందస్తు అభిప్రాయంతో ఉన్నట్లు కనిపిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. ఇది ఆలిండియా సర్వీసెస్ రూల్స్ 1968కు విరుద్ధమని అన్నారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకుడికి సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం ద్వారా దర్యాప్తులో నిష్పక్షపాతత్వంపై అనుమానాలను కలిగిస్తున్నాయని తెలిపారు. విచారణకు ముందే తప్పు జరిగిందనే భావన కలిగించేలా చేసిన ప్రకటనలు ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. పోలీస్ కమ్యూనికేషన్లను రాజకీయ కథనాలను బలపరిచేందుకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా, వృత్తిపరంగా చట్ట పరిధిలోకి లోబడే పని చేయాలని హరీశ్‌రావు సూచించారు. పోలీసుల ప్రకటనల ద్వారా కాకుండా తీర్పులను కోర్టులు ఇవ్వాలని అన్నారు. రాజ్యాంగ పరిమితులను దర్యాప్తు సంస్థలు విస్మరిస్తే ప్రజాస్వామ్యం నిలవదని హెచ్చరించారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌ను సిట్ చీఫ్ ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో హరీష్‌రావు ఒక పోస్టు పెట్టారు. పోలీసులకు దర్యాప్తు బాధ్యత మాత్రమే అప్పగించబడిందని, విచారణ దశలో ఏదైనా చర్యను చట్టవిరుద్ధమని ప్రకటించడానికి పోలీసులు న్యాయమూర్తులో లేదా న్యాయనిర్ణేతలో కాదని పేర్కొన్నారు.

## ప్రతీకారం గుండాయిజం వైసిపి ఆయుధాలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ రాజకీయ ఆయుధాలుగా ప్రతీకారం, గూండాయిజం, నేరపూరిత కుట్రలనే ఉపయోగిస్తున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని చెబుతున్న జగన్, ఆయన అనుచరులు. రాష్ట్రంలో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడటం పూర్తిగా రాజకీయ కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అశాంతి, నేర కార్యకలాపాలకు జగన్, ఆయన అనుచరులే ప్రధాన సృష్టికర్తలని యనమల ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతీకార రాజకీయాలతో ప్రత్యర్థులను అణచివేసేందుకు ఇలాంటి చర్యలే చేపట్టిందని గుర్తు చేశారు. అధికారం కోల్పోయాక కూడా అదే విధమైన నేర రాజకీయాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై జగన్‌కు నమ్మకం లేదని, విధ్వంసకర రాజకీయాలకు ఆయనే మూల కారణమని వ్యాఖ్యానించారు. శాసనసభ లోపల, వెలుపల సీఎం చంద్రబాబుపై జగన్ అనుచరులు అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలచే ఎన్నికోబడిన నాయకుడిగా ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే ధైర్యం జగన్‌కు లేదని యనమల ఎద్దేవా చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యాయని తప్పుడు ప్రచారం చేస్తూ, బలవంతంగా అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు యనమల. వైసీపీ వర్గ రాజకీయ ప్రవర్తన, రాష్ట్రాన్ని మాఫియా కార్యకలాపాలకు కేంద్రంగా మార్చే ప్రమాదముం దన్నారు. జగన్ రాజకీయాల్లోని నీచత్వాన్ని ప్రజలు గమనించాలని యనమల రామకృష్ణుడు సూచించారు.

## ప్రజాక్షేత్రంలోకి వైఎస్ జగన్‌ఎంట్రీ..!

మొదటి పేజీ తరువాయి...

వ్యక్తిగత విమర్శలతో మొదలైన వివాదం.. వైసీపీ నేతల ఇళ్లపై దాడుల వరకు వెళ్లింది. ప్రస్తుతానికి అంబటి రాంబాబును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. త్వరలోనే మరికొందరు వైసీపీ నేతలను అరెస్టు చేస్తారని ప్రచారం సాగుతోంది. మరో వైపు మాజీమంత్రి జోగి రమేష్ ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇప్పుడు ఇద్దరు నేతలపై దాడులతో మిగతా నేతల ఇళ్లపై దాడులు జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే వైసీపీ నేతలపై దాడులను ఆ పార్టీ హైకమాండ్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి దాడులతో తమను భయపెట్టలేరని ప్రకటించింది. కానీ ఇప్పుడు సొంత పార్టీ నేతలకు భరోసా ఇచ్చేందుకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగనే నేరుగా రంగంలోకి దిగబోతున్నట్టు తెలుస్తోంది.

## ఇంటి తలుపులు బద్దలుకొట్టలేదు.. ఈడ్చుకెళ్ళలేదు

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. ఆనాడు తలుపులు బద్దలు కొట్టి కోదండరాంను అరెస్టు చేసినప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. నోటీసులు ఇచ్చి విచారణకు పిలిస్తేనే ఏదో జరిగినట్లు రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రావి నారాయణ రెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, పదవులు, వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్న వాళ్లు ఉద్యమకారులు ఎలా అవుతారన్నారు. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడు అర్థం చేసుకుని, హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేదన్నారు. ప్రజలే తప్పు చేశారని చెప్పడం. ఇదెక్కడి ప్రజాస్వామ్యం, ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణం అని ప్రశ్నించారు. అక్రమ మార్గం ఎంచుకున్న వారికి ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందే అని అంబేద్కర్ చెప్పారని, శిబు సోరెన్ లాంటి వాళ్లు విచారణ ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మధ్య యుగాల చక్రవర్తులు తమ బాధను రాజ్యం బాధగా ప్రచారం చేసేవారని, ఇది ప్రజాస్వామ్య యుగమని, మధ్య యుగాల చక్రవర్తులకు కాలం చెల్లిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో తప్పు చేసినవారు విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేశారు.

### జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అవార్డు దక్కడం సముచితం

రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కారం జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి దక్కడం సముచితమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. తొలి తరంలో బూర్గుల రామకృష్ణారావు, రావి నారాయణ రెడ్డి స్ఫూర్తినిస్తే, మలి తరంలో జైపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లాంటి వాళ్లు తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తి నింపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. 2019 లో నిబద్ధత కలిగిన, ప్రశ్నించగలిగిన వారు రాజకీయాల్లో ఉండాలని జైపాల్ రెడ్డిని తాను కోరానని గుర్తు చేశారు. ఆ సమయంలో తరం మారింది. ప్రత్యక్ష రాజకీయాలకు తను దూరం అని, యువతరం రాజకీయాల్లో ఉండాలని జైపాల్ రెడ్డి తనను ప్రోత్సహించారని తెలిపారు. సమాజంలో వస్తున్న మార్పును, ప్రజల ఆలోచనని గౌరవించిన గొప్ప నాయకులు జైపాల్ రెడ్డి, రావి నారాయణరెడ్డి అని సీఎం అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నిబద్ధత మోదీని బయపెడుతుందని ఆయనను రాహుల్ గాంధీ ఉప రాష్ట్రపతిగా బరిలో దించారన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య స్ఫూర్తిని అందించాలనే ఏక పార్టీ, ఏక వ్యక్తి పాలనకు వ్యతిరేకంగా సుదర్శన్ రెడ్డి ఎన్నికల బరిలో దిగారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి రావి నారాయణరెడ్డి పురస్కారం అందించడం సముచితమని ముఖ్యమంత్రి తెలిపారు.

## కేంద్ర నిధులతోనే... తెలంగాణ ప్రభుత్వం నడుస్తుంది

మొదటి పేజీ తరువాయి...

వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని, కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ది పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప, రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. 7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు విద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారి పోయిందంటూ మండిపడ్డారు.హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్, కాంట్రాక్ట, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారనిగుర్తు చేశారు. సేవ్ తెలంగాణ ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని,ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

మొదటి పేజీ తరువాయి...

పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ, మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించు కుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలుతీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ ప్రక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయట పడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పట్టణాభివృద్ధి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



**వేములవాడ / మార్చి 12 ప్రజా దివాస్** పట్టణ అభివృద్ధిలో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు (కబ్రస్థాన్)లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్‌లు కౌన్సిలర్లు మరియు ముస్లిం పెద్దలతో కలిసి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, నిధుల మంజూరుతోనే ఈ అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, వార్డులో అభివృద్ధి పనులు చేపట్టినందుకు గాను ముస్లిం పెద్దలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిషనర్‌లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పురపాలక అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో పెను ప్రమాదం...

**తృటిలో తప్పిన ప్రాణాపాయం..**



**ఇల్లంతకుంట మండలం/ మార్చి 12 ప్రజా దివాస్**
పంట పొలంలోకి దూసుకెళ్లిన శ్రీ వాణి ప్రైవేట్ స్కూల్ బస్సు...వెంకటాపూర్ - జంగంరెడ్డిపల్లె దారిలో నియంత్రణ కోల్పోయిన వాహనం...బస్సులో విద్యార్థులు ఉండటంతో ఒక్కసారిగా పెరిగిన ఉత్కంఠ...అదృష్టవశాత్తూ సురక్షితంగా బయటపడ్డ విద్యార్థులు...ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు..స్కూల్ యాజమాన్యంపై మండిపడ్డ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్...డ్రైవర్ అతివేగంపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపణ...నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ భవనం.. ఇరుకు గదుల్లో విద్యార్థుల అవస్థలు...ప్రైవేట్ పాఠశాలల బస్సులపై అధికారుల పర్యవేక్షణ ఏది? అనిల్ కుమార్ నిలదీత...నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## మైనర్ బాలికపై లైంగిక దాడి..నిందితుడి అరెస్ట్...

**ప్రేమ పేరుతో మోసం.. పోక్సో చట్టం కింద కేసు నమోదు...**

**ప్రకటన విడుదల చేసిన డిఎస్పి ఏ. శ్రీనివాసులు...**



**చందుర్తి మండలం / మార్చి 12 ప్రజా దివాస్** మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల వేణు కుమార్ (36) తండ్రి నర్సయ్య, వృత్తిరీత్యా ఏసీ మెకానిక్ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు.ఇతను ఒక మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి నమ్మించి, ఆమెపై శారీరక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జె. రమేష్ నిందితుడిపై కిడ్నాప్ మరియు పోక్సో (గూజూూ) చట్టం కింద కేసులు నమోదయ్యాయి. కేసు దర్యాప్తులో భాగంగా గురువారం నిందితుడు వేణు కుమార్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడిని కోర్టులో హాజరుపరిచి జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎ. శ్రీనివాసులు వెల్లడించారు. మహిళలు, మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా అరాచకాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# పరీక్షల నేపథ్యంలో వేములవాడలో 14 నుండి నిషేధాజ్ఞలు...

**-వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్...**



**వేములవాడ/మార్చి 12 ప్రజా దివాస్** ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి (గూజ) వార్షిక పరీక్షల నేపథ్యంలో వేములవాడ పట్టణ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని వేములవాడ టౌన్ సీఐ బి. వీర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ మరియు తహసీల్దార్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు జరుగుతాయి. వేములవాడలోని గవర్నమెంట్ హై స్కూల్, శ్రీ చైతన్య ఈ/ఎం స్కూల్, గౌతమ్ హై స్కూల్, జెడ్‌పీపీ గర్ల్స్ హై స్కూల్, కిడ్స్ కాన్వెంట్ మరియు హంసిని డిజి హై స్కూల్ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు...

**ముఖ్య నిబంధనలు:**
ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూ 200 మీటర్ల పరిధిని నో-ఎంట్రీ జోన్‌గా ప్రకటించారు.పరీక్షా కేంద్రాల సమీపంలో ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం నిషిద్ధం.పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫ్లు తప్పనిసరిగా మూసివేయాలి.లౌడ్ స్పీకర్లు లేదా ఇతర శబ్దం చేసే పరికరాల వినియోగంపై నిషేధం ఉంటుంది.అనుమతి లేని వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ప్రతినిధులు పరీక్షా కేంద్రాల వద్ద తిరగకూడదు.మొబైల్ ఫోన్ల ద్వారా అక్రమాలకు పాల్పడినా లేదా సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు సాఫీగా, పారదర్శకంగా జరిగేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# రాజన్న ఆలయ ఉప ప్రధానార్చకులకు అసిస్టెంట్ కమిషనర్ టైమ్ స్కేల్ మంజూరు

**- ఉత్తర్వులు జారీ చేసిన ఆలయ ఈవో రమాదేవి**



**వేములవాడ/మార్చి 12 ప్రజా దివాస్** వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధానార్చకులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ కమిషనర్ టైమ్ స్కేల్ మంజూరైంది. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ స్కేల్ పొందిన వారిలో ఉప ప్రధానార్చకులు పారువెల్లి భాను, కేశన్నగారి శ్రీకాంత్, చంద్రగిరి శరత్, నమిలికొండ రాజేశ్వర శర్మ మరియు తమ్మల విభాగం నుండి కటుకూరి వెంకటయ్య ఉన్నారు. వేములవాడ క్షేత్రంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీరికి పదోన్నతితో కూడిన స్కేల్ లభించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ సురేష్‌తో పాటు పలువురు ఆలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 08 మందికి జైలు శిక్షలు జరిమానాలు, 106 మందికి జరిమానాలు

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త.**

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**



**వేములవాడ మార్చి 12 ప్రజా దివాస్** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 114 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా 08 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు, 106 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..

**జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.**
1.24 మందికి ఒక్కొక్కరికి 6,000/- రు. జరిమానా.2.08 మందికి 05 రోజుల జైలు శిక్ష.ఒక్కొక్కరికి 5,000/- రు. జరిమానా.3.ఇద్దరికి ఒక్కొక్కరికి 3,500/- రు. జరిమానా.4.72 మందికి ఒక్కొక్కరికి 2000 రు. జరిమానా.5.08 మందికి ఒక్కొక్కరికి 4000 రు. జరిమానా.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కోనరావుపేట మండలంలో వరుస నల్లాల దొంగతనాల గుట్టురట్టు...

**-నిందితుడి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు...**

**-ఐదు గ్రామాల్లో 50 వీధి నల్లాలు మాయం...**

**- సిరిసిల్ల దొంగను పట్టుకున్న పోలీసులు, మరో దొంగ పరారీ...**



**కోనరావుపేట మండలం /ప్రజాదివాస్ మార్చి 12** కోనరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత కొంతకాలంగా వరుసగా జరుగుతున్న వీధి నల్లాల దొంగతనాల కేసును పోలీసులు ఛేదించారు.మండలంలోని మర్తనపేట, ధర్మారం, కొలనూర్, సుద్దాల, నాగారం గ్రామాలలో సుమారు 50 వీధి నల్లాలను దొంగిలించిన నిందితుడు గుర్రం వినయ్ (తండ్రి: శ్రీనివాస్)ను పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్ల అంబికానగర్ నివాసి అయిన వినయ్‌ను కోనరావుపేట గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుడి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన టీవీఎస్ ఎక్స్ఎల్ (టూ 23 + 2066) వాహనాన్ని స్వాధీనం చేసుకుని, అతన్ని రిమాండ్‌కు తరలించారు. ఈ దొంగతనాల్లో ఇతనితో పాటు పాల్గొన్న మరో నిందితుడు గంట మల్లేశం ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి
# రూ. 2.16 కోట్ల హుండీ ఆదాయం!

**- వేములవాడ అనుబంధ ఆలయంలో ఆదాయం వెల్లడి: 33 రోజుల్లో రికార్డు స్థాయి వసూళ్లు**

**- భీమేశ్వరుడికి భక్తుల కానుకల వెల్లువ.. 161 గ్రాముల బంగారం, 10 కిలోల వెండి సమర్పణ**

**- ఈవో రమాదేవి ఆధ్వర్యంలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు**



**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 12** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం అధికారులు వెల్లడించారు. గత 33 రోజుల కాలానికి గాను భక్తులు మొక్కుల రూపంలో సమర్పించిన కానుకలను లెక్కింపగా, నగదు రూపంలో రూ. 2,16,65,140/- ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. నగదుతో పాటు భక్తులు స్వామివారికి పెద్ద ఎత్తున బంగారు, వెండి కానుకలను కూడా సమర్పించారు. ఇందులో 161 గ్రాముల మిశ్రమ బంగారం, 10 కిలోల 900 గ్రాముల మిశ్రమ వెండి లభించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు ప్రక్రియ ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ అధికారి రాజమౌళి పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అమానవీయత..

**-గర్భిణీకి తప్పని నరకయాతన!**


**వైద్యులు లేరు.. మానవత్వం అసలే లేదు..**

**- 108 సిబ్బందితో డ్యూటీ నర్సు దురుసు ప్రవర్తన...**

**వేములవాడ ప్రజాదివాస్ మార్చి 12** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవల తీరు గాలికి వదిలేసినట్లు కనిపిస్తోంది. అత్యవసర స్థితిలో వచ్చిన గర్భిణీ పట్ల ఆసుపత్రి సిబ్బంది వ్యవహరించిన తీరు స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. రుద్రంగి మండలానికి చెందిన ఓ గర్భిణీకి ప్రసవ వేదన మొదలవ్వడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ గత 45 రోజులుగా గైనకాలజిస్ట్ అందుబాటులో లేరన్న నెపంతో అడ్మిట్ చేసుకునేందుకు సిబ్బంది నిరాకరించారు. కనీసం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించేందుకు రిఫర్ లెటర్ ఇవ్వాలని కోరగా..డ్యూటీలో ఉన్న నర్సు బాధ్యతారాహిత్యంగా సమాధానమివ్వడమే కాకుండా 108 సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారు. గైనకాలజిస్ట్ ఎందుకు లేరని ప్రశ్నిస్తే, "ఉదయం వచ్చి సూపరింటెండెంట్‌ను అడుగు" అంటూ నిర్లక్ష్యంగా బదులివ్వడం గమనార్హం. ఆసుపత్రి సిబ్బంది సహకరించకపోవడంతో గర్భిణీ నానా ఇబ్బందులు పడ్డారు. అత్యవసర సమయంలో చేతిలో చిల్లిగవ్వ లేదని, తమ పరిస్థితి ఏమిటని గర్భిణీ తండ్రి కన్నీరుమున్నీరయ్యారు. చివరకు సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ నియామకం జరిగేలా చూడాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## - కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, మార్చి -12 ప్రజా దివాస్** ఈ నెల 14 వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు ఈ నెల14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు. సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, డీటీఓ నవీన్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ప్రభుత్వ పాలన, పథకాలు, విధులు తదితర అంశాలపై జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు అవగాహన**



**తంగళ్ళపల్లి, మార్చి - 12 ప్రజా దివాస్**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. లిప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు కావలసిన వసతులు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## వేములవాడలో దారుణం: పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరక దాడి.. నిందితుడి అరెస్ట్

**పెళ్లి పేరుతో వంచన: యువతిని గర్భవతిని చేసిన ఇద్దరు పిల్లల తండ్రి అరెస్ట్!**

**పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్న బాధితురాలు, నిందితుడు**




**వేములవాడ/మార్చి 12 ప్రజా దివాస్**

పెళ్లి పేరుతో నమ్మించి ఓ యువతిని గర్భవతిని చేసిన నిందితుడిని వేములవాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల (ఉగిల) పవన్ కళ్యాణ్ (28) వేములవాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. అతనికి ఇదివరకే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, అదే ఆసుపత్రిలో పనిచేసే తన సహచర ఉద్యోగినితో పవన్ కళ్యాణ్ చనువుగా ఉంటూ, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడు. ఆమెను నమ్మించి శారీరకంగా అనుభవించడంతో ఆ యువతి గర్భం దాల్చింది. నిందితుడి మోసాన్ని గ్రహించిన బాధితురాలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడిని జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు దర్యాప్తు అధికారి, ఎస్.డి.పి.ఓ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన



**ముస్తాబాద్/ మార్చ్ 12 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతిలో భాగంగా ఆర్ బి ఎస్ కే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆధ్వర్యంలో పిల్లలకు పిల్లల నిపుణులైన డాక్టర్ రమణతో మరియు డాక్టర్ అఖిల్ డాక్టర్ అరుణ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, హిమోగ్లోబిన్ , సి పి ఆర్ గురించి మరియు మానసిక సంబంధిత ఆరోగ్యం గురించి అవగాహన కలిగించడం జరిగింది. అనారోగ్యంగా ఉన్న పిల్లలకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుగల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హఫీజ కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత మరియు ఏఎన్ఎం రేణుక ఆశా కార్యకర్తలు నిర్మల సరోజన పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## చందుర్తి మండలం: నీరు తాగితేనే మూత్రపిండాల ఆరోగ్యం: హెచ్ఎం ఎన్. రజిత

**- అసిరెడ్డిపల్లి పాఠశాలలో ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవం**




**చందూర్తి మండలం /మార్చి 12 ప్రజా దివాస్** మానవ శరీరంలో మూత్రపిండాలు అత్యంత ముఖ్యమైన అవయవాలని, వాటిని కాపాడుకోవాలంటే నిత్యం సరిపడినంత నీరు తాగాలని అసిరెడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. రజిత పేర్కొన్నారు. గురువారం చందుర్తి మండలం అసిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో "ప్రపంచ కిడ్నీ దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కిడ్నీల పనితీరుపై రోల్ ప్లే (ప్రదర్శన) చేయిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. మూత్రపిండాలు రక్తం నుండి వ్యర్థ పదార్థాలను వడపోసి బయటకు పంపిస్తాయని, వీటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండటం ద్వారా కిడ్నీ వ్యాధులను దరిచేరకుండా చూసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అల్మాస్పూర్ లో రెండవ రోజుకు చేరుకున్న నిరాహార దీక్ష..

**- సెల్ టవర్ వద్దు అంటే వద్దు మొండికేసి కూర్చున్న కాలనీవాసులు..**



**ఎల్లారెడ్డిపేట మండలం/ మార్చి 12 ప్రజా దివాస్** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో 5, 6, 7 వార్డుల కాలనీవాసులు ఎయిర్టెల్ సెల్ టవర్ నిర్మించడంతో నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఆ దీక్ష ఈరోజుకు రెండు రోజుకు చేరింది. గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా సెల్ఫోన్ టవర్ నిర్మించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. ఇప్పటికే మేం తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని సెల్ఫ్ టవర్ నిర్మించడం వల్ల మా ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.